# ENGLISH - NATIONAL SEMINAR (2022 - 2023)

సాక్షి

నబల్ డ్రైనేజీ నీరు సంఘరా అవుతుందని.. అవ సరాలకు వినియోగించుకునేందుకు బోర్‌వెల్ చబుతున్నారు. చతపంపు వద్ద మురుగునబల్ తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని వాపోతు

## భాషా ప్రావీణ్యంతో ఉన్నత అవకాశాలు



మాట్లాడుతున్న ఆచార్య మురళీకృష్ణ

చార్మినార్: ఇంగ్లిష్ భాషలో ప్రావీణ్యాన్ని పొందటానికి ఉన్న అనేక మార్గాలపై అధ్యాపకులు అధ్యయనం చేసి ఆయా మార్గాల్లో విద్యార్థులు తర్ఫీదు పొందేలా కృషి చేయడం ద్వారా వారు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటారని ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య మురళీకృష్ణ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల ఆంగ్ల విభాగం 'ఆంగ్ల భాషా ప్రావీణ్యం–పాఠ్య పుస్తకాలు, సందర్భాలు, ప్లాట్ ఫారమ్‌లు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను నిర్వహించింది. ఈ సదస్సు ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా ఆచార్య మురళీ కృష్ణ పాల్గొనగా.. ముగింపులో సభలో ఆచార్య వెంకట్ రాజాం పాల్గొన్నారు. ప్రారంభ సభకు ప్రొఫెసర్ పి.బాలభాస్కర్ అధ్యక్షతన వహించారు. ప్రధాన వక్త డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ.. తరగతి గది వెలుపల సాంకేతికత సహాయంతో విద్యార్థులకు ఇంగ్లిష్‌లో ప్రావీణ్యం సంపాదించడానికి అధ్యాపకులు తోడ్పడాలని సూచించారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఆది రమేశ్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ సదస్సులో రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 50 మందికి పైగా అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ఈ సదస్సులో డాక్టర్ కృష్ణ చంద్రకీర్తి, డాక్టర్ మల్లికార్జున్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భాషా ప్రావీణ్యంతో ఉన్నతావకాశాలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్

**ఆచార్య మురళీ కృష్ణ**

**దిశ, చార్మినార్** : ఇంగ్లీషు భాషలో ప్రావీణ్యాన్ని పొందటానికి ఉన్న అనేక మార్గాలపై అధ్యాపకులు అధ్యయనం చేసి, ఆయా మార్గాలలో విద్యార్థులు తర్ఫీదు పొందేలా కృషి చేయటం ద్వారా వారు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటారని ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య మురళీ కృష్ణ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, ఆంగ్ల విభాగం 'ఆంగ్ల భాషా ప్రావీణ్యం– పాఠ్యపుస్తకాలు, సందర్భాలు, ప్లాట్‌ఫారమ్‌లు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను నిర్వహించింది. కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు కు ఆచార్య మురళీ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముగింపు సభకు ఆచార్య ఆచార్య వెంకట్ రాజాం పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డా.నాగరాజు మాట్లాడుతూ తరగతి గది వెలుపల సాంకేతికత సహాయంతో విద్యార్థులకు ఇంగ్లీషులో ప్రావీణ్యం సంపాదించడానికి అధ్యాపకులు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగధిపతి డా.ఆది రమేశ్, డా.కృష్ణ చంద్ర కీర్తి, డా.మల్లికార్జున్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉస్మానియా విశ్వ విద్యాలయం డీన్ ఆచార్య మురళీ కృష్ణ

Thu, 13 April 2023
https://epaper.dishadaily.com/c/72163946

## భాషా ప్రావీణ్యంతో ఉన్నత అవకాశాలు

● ఆచార్య మురళీ కృష్ణ



ప్రసంగిస్తున్న ఆచార్య మురళీ కృష్ణ

**వేద న్యూస్, హైదరాబాద్:** భాషా ప్రావీణ్యంతో ఉన్నత అవకాశాలు లభిస్తాయని ఆచార్య మురళీ కృష్ణ అన్నారు. ఇంగ్లిష్ భాషలో ప్రావీణ్యాన్ని పొందటానికి ఉన్న అనేక మార్గాలపై అధ్యాపకులు అధ్యయనం చేసి, ఆయా మార్గాలలో విద్యార్థులు తర్ఫీదు పొందేలా కృషి చేయడం ద్వారా వారు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటారని చెప్పారు. హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కాలేజీ ఆంగ్ల విభాగం 'ఆంగ్ల భాషా ప్రావీణ్యం–పాఠ్యపుస్తకాలు, సందర్భాలు, ప్లాట్‌ఫారమ్‌లు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను నిర్వహించింది. ఈ సదస్సు ప్రారంభ సభ బుధవారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య మురళీ కృష్ణ హాజరయ్యారు. ముగింపు సభలో ఆచార్య వెంకట్ రాజాం పాల్గొన్నారు. ప్రారంభ సభకు ప్రొఫెసర్ పి.బాల భాస్కర్ అధ్యక్షత వహించారు. ప్రధాన వక్త డా.నాగరాజు మాట్లాడుతూ తరగతి గది వెలుపల సాంకేతికత సహాయంతో విద్యార్థులకు ఇంగ్లిష్‌లో ప్రావీణ్యం సంపాదించ డానికి అధ్యాపకులు తోడ్పడాలని సూచించారు. ఆంగ్ల విభాగాధిపతి డా.ఆది రమేశ్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ సదస్సులో రాష్ట్రంలోని వివిధ కాలేజీల నుంచి సుమారు 50 మందికి పైగా అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొని పత్రాలు సమర్పించారు. సదస్సులో డా.కృష్ణ చంద్ర కీర్తి, డా.మల్లికార్జున్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్
13 Apr 2023 - Page 1